# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## ❑ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి



**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 28, నవభూమి:** ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్లతో ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్.ఆర్.ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చి 5 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్నా పత్రాలు ఇప్పటికే జిల్లాకు చేరుకున్నాయనీ, రేపటి నుంచి వాటిని స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి పోలీస్ స్టేషన్లకు తరలిస్తారని తెలిపారు. ప్రశ్నా పత్రాల రవాణా పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాల్సిందిగా సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేయాలని, జిరాక్స్ షాపులను మూసివేయాలని, అవసరమైన ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి కాపీయింగ్‌కి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, ఇన్విజిలేటర్లు సహా ఎవరూ సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లను తీసుకురాకూడదని స్పష్టం చేశారు. విద్యార్థుల సౌలభ్యార్థం తాగునీరు, విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండాలని, ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు.

**ఎల్.ఆర్.ఎస్‌పై సమీక్ష :**సీఎస్ శాంతి కుమారి ఎల్.ఆర్.ఎస్–2020పై మాట్లాడుతూ, 25 లక్షల దరఖాస్తులు అందాయని, గత సెప్టెంబరు 2024లో విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు తీసుకుందన్నారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను మార్చి 31లోపు క్రమబద్ధీకరణ చేసుకుంటే, చెల్లించాల్సిన రుసుములో 25% రాయితీ ఉంటుందని చెప్పారు. ఆగస్టు 26, 2020 నాటికి 10% ప్లాట్లు విక్రయించిన లేఅవుట్‌లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్‌లు నిర్ణీత నమూనాలో కొత్త దరఖాస్తులను స్వీకరించి, మున్సిపల్ శాఖకు పంపించి క్రమబద్ధీకరణ చేపట్టాలని సూచించారు. క్రమబద్ధీకరించని భూములపై రిజిస్ట్రేషన్లు, నిర్మాణాలకు అనుమతి ఉండదని తెలిపారు. ప్రజలు మార్చి 31లోపు ఈ అవకాశాన్ని వినియోగించుకుని 25% రాయితీ పొందాలని సీఎం శాంతి కుమారి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, తొర్రూరు ఆర్డీవో గణేష్, డీపీవో హరిప్రసాద్, డీఈఓ రవీందర్ రెడ్డి, మహబూబాబాద్, తొర్రూరు, డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు ఎం. రవీందర్, పి. శాంతికుమార్, ఉదయ్, నరేష్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.




# నవభూమి వరంగల్

అనుబంధం

01 మార్చి ,2025 శనివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in




# అద్భుతంగా, కాకతీయుల కీర్తికి సాక్షిగా వరంగల్ రైల్వేస్టేషన్..

**వరంగల్ ఫిబ్రవరి 28 నవభూమి:** భారతీయ రైల్వే ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలన్న ఉద్దేశంతో అమృత్ భారత పథకంలో భాగంగా రైల్వే స్టేషన్ల పునర్ అభివృద్ధి పనులు చేస్తూ దేశవ్యాప్తంగా చాలా రైల్వేస్టేషన్లో అధునాతన వసతులతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతోంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40రైల్వే స్టేషన్ లను 2,737 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో ప్రయాణికులకు సౌకర్యాలను అందించడానికి రైల్వే ఆధునికీకరణ పనులను చేస్తుంది. రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు ఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ రైల్వే స్టేషన్ ను కూడా ఆధునీకరించడానికి యుద్ధ ప్రాతిపదికన పనులను చేస్తుంది. దాదాపు వరంగల్ రైల్వే స్టేషన్ పనులు సగానికి పైగా పూర్తయ్యాయని చెప్పాలి. ఓరుగల్లు జిల్లాకు ఉన్న గొప్ప చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను తెలియజేసేలా అద్భుతమైన నిర్మాణాలతో ఆధునిక సౌకర్యాలతో రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులను చేపట్టింది. మహిళలకు ఉచిత బస్సు , నెలకు రూ1500 పై అనూహ్య ట్విస్ట్..!! జరుగుతున్న పనులివే ఈ పనులలో భాగంగా కాకతీయ వాస్తు శిల్పం నుండి ప్రేరణ పొంది కాకతీయ కీర్తి తోరణాన్ని ప్రతిబింబిస్తూ రైల్వే స్టేషన్ ఎంట్రన్స్ రూపొందించారు. స్టేషన్ భవనం ముఖద్వారాన్ని అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యం కోసం 12 మీటర్లు వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేశారు. అంతేకాదు మూడు లిఫ్టులు, నాలుగు ఎస్కలేటర్లను ఏర్పాటు చేశారు. గొప్ప అనుభూతి కలిగించేలా వరంగల్ రైల్వే స్టేషన్ ప్లాట్ఫామ్ ల వద్ద కూడా మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నారు. రైల్వే స్టేషన్ గోడలు, టాయిలెట్స్ అందమైన రంగులతో తీర్చిదిద్దారు. వెయిటింగ్ హాల్ తో పాటు రైల్వే స్టేషన్ ఆవరణలో పచ్చదనాన్ని పెంచడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రైల్వే స్టేషన్ అంటే ఒక ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని కలిగించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు



# మామునూరుకు మహర్దశ



**వరంగల్–నవభూమిబ్యూరో:** వరంగల్ నగర సమీపంలోని మామూనూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి, విమాన సర్వీసుల పునరుద్ధరణకు అడ్డంకులు తొలగిపోయాయి. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్టు ఉండకూడదనే నిబంధన రద్దయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (హెచ్‌ఏఐఎల్)ను నిర్వహిస్తున్న జీఎంఆర్ సంస్థతో ఒప్పందం అనంతరం ఈ నిర్ణయం జరిగిందని పేర్కొన్నది.

మామునూరు ఎయిర్‌పోర్టులో సర్వీసుల పునరుద్ధరణకు అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను తొలగించేలా ఏర్పాట్లు చేయాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కు ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ అధికారుల చర్చల అనంతరం జీఎంఆర్ సంస్థ నిబంధన సడలింపునకు అంగీకారం (ఎన్‌వోసీ) తెలిపింది. దీనిని ధ్రువీకరిస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్‌ఝూ ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్‌కు లేఖ రాశారు. తాజా నిర్ణయంతో మామునూరు విమానాశ్రయంలో సర్వీసుల పునరుద్ధనకు అవసరమైన పనులు చేపట్టనున్నారు.

ఆఖరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మామునూరు ఎయిర్‌పోర్టును నిర్మించారు. 1930లో దీని కార్యకలాపాలు మొదలయ్యాయి. నిజాం సర్కారులో వరంగల్ సుబేదార్ (ప్రాంతీయ కేంద్రం)గా ఉండగా అప్పుడు అజంజాహి టెక్స్‌టైల్ మిల్లును ఏర్పాటు చేశారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి మామునూరు ఎయిర్‌పోర్టుకు వాయుదూత్ పేరుతో విమాన సర్వీసులు నడిచేవి. 1981 వరకు ఇక్కడ సర్వీసులు కొనసాగా యి. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాల నిర్లక్ష్యం, కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఈ సేవలు నిలిచిపోయాయి.

ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ, అవసరమైన భూ సేకరణ కోసం 2020లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ పొందించిన ప్రణాళికతో ఇప్పుడు కీలక నిర్ణయాలు జరిగాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రయత్నంతో 2022 లో కేంద్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్ పోర్టును ఉడాన్ పథకంలో చేర్చింది. ఎయిర్‌పోర్టు అభివృద్ధి లక్ష్యంగా 2023లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయు క్త బృందం ఏర్పాటు కాగా, పునరుద్ధరణకు అవసరమైన నిర్ణయాలు, నిధులు, భూసేకరణపై నివేదిక రూ పొందించింది.

రూ.592 కోట్లతో దీన్ని అమలు చేయాలని పేర్కొన్నది. మామునూరు ఎయిర్‌పోర్టుకు మొద టి నుంచి 696 ఎకరాల భూమి ఉండగా, మరో 253 ఎకరాల భూమి అవసరమవుతుందని సంయుక్త కమి టీ సూచించింది. ఈ మేరకు భూమి సేకరణ కోసం 2024 నవంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లు విడుదల చేసింది.

## అఖండ హరినామ సంకీర్తనలో దామెరకుంట భక్తాంజనేయ భజన మండలి



**కాటారం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన శ్రీ భక్తాంజనేయ స్వామి భజన మండలి 22 మంది సభ్యులు పిరమిడ్ మాస్టర్ కాయిత విఠల్ ఆధ్వర్యంలో తిరుమలలో జరుగుతున్న అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానంలో కొలువైన దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆయన నామాన్ని స్మరిస్తూ స్వామివారి సేవలో తరించి నట్లుగా వారు తెలియజేశారు.హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దామెరకుంట గ్రామస్తులు కాయిత విఠల్,డి. మల్లయ్య,బి.రమేష్,బి. కుమార్ స్వామి, డి.తిరుపతి ,ఎన్.బాపు, ఆర్.రామన్న, ఆర్.శ్రీనివాస్, ఆర్.లచ్చయ్య, ఎస్.లచ్చయ్య,కే.సత్యనారాయణ, బి.బాల్ రెడ్డి,సి.సతీష్ కుమార్,ఆర్.చంద్రయ్య,బి. కుమార్ స్వామి పాల్గొన్నారు

## రెసిడెన్షియల్ పాఠశాలలు వసతిగృహాలను స్పెషల్ అధికారుల తనిఖీ



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 28-** జిల్లాలోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలను స్పెషల్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు ప్రతి ప్రత్యేక అధికారులు తహసీల్దార్లు ఎంపిడిఓలు క్లస్టర్ నోడల్ అధికారులందరూ రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలను సందర్శించి, తనిఖీలు చేపట్టారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు,క్లస్టర్,నోడల్ ఆధికారులందరూ జిల్లాలోని వివిధ మండలాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి, వాటిల్లోని పరిశుభ్రతా చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, బోధనా సామర్థ్యాలు, ఆహార భద్రత, తదితరాల వంటి వాటిని పరిశీలించినారు.మెనూ ప్రకారం ఆహారం అందించాలని నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థులతో మమేకమై వారి విద్యా ప్రతిభను పరీక్షించి, పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు

## ప్రపంచ అభివృద్ధి సాంకేతికత తోనే సాధ్యం

**రామగిరి-నవభూమి:-**సహజ వనరులను వినియోగించుకుంటూ ప్రపంచం అభివృద్ధి మార్గంలో ప్రయాణించాలంటే సాంకేతికత తోనే సాధ్యమని పలువురు వ్యాఖ్యానించారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా స్థానిక వాణి సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**మహాముత్తారం ఫిబ్రవరి 28 నవభూమి:** విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాల మహాముత్తారం మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మహాముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సివి రామన్ చిత్రపటానికి పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థులు పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ... నా మతం సైన్స్ నేను సైన్స్ అనే ప్రేమిస్తాను ఆరాధిస్తాను అని చెప్పిన సివి రామన్ కాంతి పై ప్రయోగాలు చేసి రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న రోజు సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. సత్యాన్వేషణ ద్వారానే సైన్స్ సాధ్యమని శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం మరింతగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు భారతదేశం అంతరిక్ష రంగాల్లో దినదినం అభివృద్ధి చెందుతూ ఉందని అన్నారు విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి చక్కని ఆలోచనలకు రూపకల్పన చేసి కొత్త ప్రయోగాలు చేయాలని పేర్కొన్నారు ప్రతి విద్యార్థి నిరంతరం ఆలోచించాలని ఆలోచనల నుండి పుట్టుకొచ్చేదే సైన్స్ అని అన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు మనం చేసే ప్రతి పనిలో సైన్స్ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జీవ, రసాయనిక, భౌతిక శాస్త్రంలో ప్రదర్శించిన కృత్యాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వాటిని తిలకించారు



గైడ్లుగా వ్యవహరించిన విద్యార్థులు సైన్స్ ప్రదర్శనల గురించి అందరికీ వివరించారు. అనంతరం పాఠశాల లో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు అనిల్ నాయక్ జీవశాస్త్ర ఉపాధ్యాయులు కామిడీ సతీష్ లను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, సకరం నాయక్, చంద్రకళ, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి ,వెంకటేష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంకల గీతారెడ్డి, నాగరాజు, సదయ్య రాజు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- పటిష్ట పోలీసు బందోబస్తుతో ప్రశ్నా పత్రాల తరలింపును చేపట్టాలి
- పరీక్ష కేంద్రాలకు ఎవరికీ కూడా మొబైల్ ఫోన్ల అనుమతి లేదు
- మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ చేసుకుంటే రుసుంలో 25 శాతం రాయితీ
- సబ్ రిజిస్టర్లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్‌తో సమీక్షించిన సిఎస్
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 28-** రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో నిర్వహించే ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లకు అదేశి%శీ%చారు.శుక్రవారం హైదరాబాదులోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య మాధ్యమం)ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఇంటర్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ,మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణను పూర్తిచేయాలన్నారు. ప్రశ్నపత్రాలు జిల్లాలకు తరలించామని, నేటి శనివారం నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ల ద్వారాపోలీస్ స్టేషన్లకు పంపించాలని ఆన్నారు. ప్రశ్నపత్రాల తరలింపును పటిష్ట పోలీసుబందోబస్తు మధ్య చేపట్టి .ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలను నిర్వహించాలన్నారు. అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించిన సంబంధిత జవాబు పత్రాలను పోస్టల్ ద్వారా పంపే వరకు జిల్లాల్లో అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, సమీపంలో గల జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు., పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి, విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతించాలన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్కు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా ఈ పరీక్షలను నిర్వహించాలని సీఎస్ వివరించారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరూ కూడా మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను తీసుకొని రావడానికి వీల్లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలవద్ద తాగునీరు,మూత్రశాలలు, తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు, విద్యుత్ సరఫరా నిరంత రాయంగా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సరిపడా ఆర్టీసీ బస్సులను సమయానుగుణంగా నడపాలన్నారు.

అదే విధంగా ఎల్ఆర్ఎస్ పై సీఎస్ మాట్లాడుతూ, ఎల్ఎల్ఆర్ఎస్ 2020 కింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్2024లో జారీచేసినమార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకే ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా90వేల వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25శాతం మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామన్నారు. 26ఆగస్టు 2020 వరకు 10శాతం ప్లాట్లు విక్రయించిన లేఔట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతనదరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25శాతం రాయితీ పొందాలని తెలిపారు.ఈవీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, మార్చి 5 నుంచి 25 వరకు జిల్లాలో జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో (4251) మంది, రెండవ సంవత్సరంలో (4694) మొత్తం (8945) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. ఇందుకు గాను (17) సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈవీడియో సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఆర్డీవోలు గోపీరాం,వెంకన్న, డీపీవో స్వరూప, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, ఆరోగ్య శాఖ పీఓ రవీందర్ గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శోభారాణి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 28-** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పి.శోభారాణి జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.శోభారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని, ప్రపంచ దేశాలలో భారత దేశము శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగమించేలా కృషి చేయాలని, అందుకు లక్షణాత్మకంగా చదివి శాస్త్రవేత్తలుగా కీర్తి గడించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శోభారాణి విద్యార్థులకు ఉద్బోధించారు. సర్ సివి రామన్, రామన్ ఎఫెక్ట్ కనుక్కున్న రోజు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అనేక ఎగ్జి బిట్స్ రూపకల్పన చేసి ప్రదర్శించారు. రంగోలి ద్వారా అనేక శాస్త్రీయ భావనలను అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ రంగోలి, సైన్స్ ఎగ్స్ బిట్స్, పోస్టర్ మేకింగ్. వంటి ఈవెంట్స్ లలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర అధ్యాపకులు సిహెచ్ అశోక్ కుమార్ ఏ అన్నపూర్ణ, అన్న వజ్జుల నరసింహమూర్తి, మాలతి జయశ్రీ, సీనియర్ ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, స్టాఫ్ సెక్రెటరీ జి.బలరాం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చేసిన సేవలను కొనియాడారు

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

### వాలంటరీ ఇంటెగ్రేట్ డెవలప్మెంట్ సొసైటీ కౌన్సిలర్ బీరెల్లి రవి వర్మ

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 28-** జిల్లాలోని దేవరుప్పుల మండలం లకవత్ తండా తూర్పు గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో.. విడ్స్ కౌన్సిలర్ బీరెల్లి రవి వర్మ, ముఖ్య అతిథిగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సింగరాజుపల్లి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఉండాలని కోరుతూ బ్యాంకు నుంచి వచ్చే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని, పొదుపుల పై దృష్టి పెట్టి, బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలని, అదేవిధంగా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, సిబిల్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, బీసీ నాగన్న భీమ్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు





## సింగరేణి శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో

# ఘనంగా మహాశివరాత్రి సంబరాలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న పర్సనల్ మేనేజర్ శ్రీదేవి మారుతీరావు
- కేపీసీ జనరల్ మేనేజర్ బాగాం మాధవరావు
- జ్ఞాన దాత జిల్లా పిరమిడ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం







**మహాముత్తారం,ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా 1000 క్వార్టర్స్ లోని సింగరేణి శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో మహాశివరాత్రి జాగరణ, అఖండ ధ్యాన మహొత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి సింగరేణి పర్సనల్ మేనేజర్ శ్రీదేవి మారుతీ రావు, కేపిసి జనరల్ మేనేజర్ భాగం మాధవరావు మరియు పిరమిడ్స్ సొసైటీ జిల్లా గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం హాజరయ్యారు. పర్సనల్ మేనేజర్ మాట్లాడుతూ.. తమ బంధువులు,కుటుంబ సభ్యులు ఇదివరకే ధ్యానం లోకీ వచ్చారని పిరమిడ్ ధ్యానం చేస్తున్నట్లుగా చెప్పారు. ధ్యానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందగలమని తెలియజేశారు. కేపీసీ జనరల్ మేనేజర్ బాగం మాధవరావు మాట్లాడుతూ.. శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రానికి పునాది నుండి అది నిర్మిత మయ్యే వరకు తన వంతుగా కృషి చేసినట్లు తెలియజేశారు. తనే కాకుండా ప్రతి ఒక్కరు సేవ చేసే భాగ్యాన్ని పొందాలన్నారు. విశ్వం కోసం జరుగుతున్న ప్రణాళికలో తను భాగస్తుడు అయినందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. జిల్లా పిరమిడ్ సొసైటీ గౌరవాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ... మహాశివరాత్రి విశిష్టతను తెలియజేస్తూ పరమ శివుడు చేసింది ధ్యానమే చెప్పింది ధ్యానమే నన్నారు. మానవ జీవితంలోని వివిధ ఆధ్యాత్మిక అంశాల గురించి ప్రస్తావించారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథాల లోని సార మంత ఒక్కటేనని మానవ జీవితంలో ఆధ్యాత్మికత లోపించడమే దుఃఖానికి మూల కారణమన్నారు. ధ్యానం ద్వారా జ్ఞానం వస్తుందని జ్ఞానం ద్వారా దుఃఖ విమోచనం అంటే ముక్తి లభిస్తుందని బోధించారు. సర్వ సమస్యలకు ధ్యాన సాధన, సరైన ఆహారం అంటే శుద్ధ సాత్విక శాఖాహారం, సరైన దృక్పథం, బుద్ధుని మధ్యే మార్గం ఒకటే శరణ్యమని వివరించారు. ఇంకా ప్రవచన బోధకులు రహీం మాట్లాడుతూ.. మన దేశం జ్ఞానానికి పుట్టినిల్లు అని ఈ విశ్వానికి సంబంధించిన ప్రతి విషయం మహర్షులు,యోగుల ద్వారానే ఈ ప్రపంచానికి అందించ బడుతుందని తెలియజేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని కొనియాడుతూ మొట్టమొదటి ఆహార నిపుణులు వాగ్భటాచార్య, మొట్టమొదటి వైద్య ఆరోగ్య శాస్త్రవేత్త చరకుడు,మొట్టమొదటి శాస్త్ర చికిత్సకు డు శుశ్రుతుడు అర్థ శాస్త్రవేత్త చానిక్యుడు వీళ్లంతా భారత దేశంలో పుట్టిన మహర్షులేనని వారిని ఆదర్శంగా తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలన్నారు. శివ సాయి పిరమిడ్ నిర్వాహకులు పిరమిడ్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షురాలు భాగం సీతామహాలక్ష్మి, గాజుల సుజాత ప్రభాకర్ లను వారి కృషిని ప్రశంసిస్తూ అభినందించారు. జిల్లా పిరమిడ్స్ సొసైటీ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ మాట్లాడుతూ ఆధ్యాత్మికత లో ధ్యానం ఎవరెస్టు శిఖరం లాంటిది అన్నారు. ధ్యానం ఉన్నది జీవితాన్ని తెలుసుకోవడం కోసమేనని ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలన్నారు. ధ్యానం చేయకుండా ఎన్ని సంవత్సరాలు జీవించినా జీవితమంతా అశాంతే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహిళల కోలాటం,చిన్నారుల నృత్య ప్రదర్శన, ఆటపాట మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో పిరమిడ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గడ్డం రామకృష్ణ, కోనేరు సాంబశివరావు,మహిళా మణులు,ధ్యానులు,భక్తులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్లో నిర్వహించిన టీపీసీసీ

# విస్తృత సమావేశంలో పాల్గొన్న ఝాన్సిరెడ్డి

- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి
- అనుమాండ్ల.ఝాన్సి రాజేందర్ రెడ్డి





**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 28-** హైదారాబాద్లోని గాంధీ భవన్లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల.ఝాన్సి రాజేందర్ రెడ్డి శుక్రవారం పాల్గొనడం జరిగిందనీ తెలిపారు. ఈసందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నట రాజన్ ముఖ్య అతిథులుగా తొలిసారిగా తెలంగాణకు విచ్చేశారని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, హైదరాబాద్లోని గాంధీ భవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈసమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు వివిధ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులతో కలసి పాల్గొనడం జరిగిందని పాలకుర్తి నియోజకవర్గఇన్చార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి తెలిపారు. మీనాక్షి నటరాజన్ సింప్లిసిటీకి పేరుందని, అందుకే వారి విజ్ఞప్తి మేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎలాంటి హంగులు, ఆర్భాటాలు లేకుండా సమావేశాన్ని నిర్వహించారని తెలిపారు. ఈకార్య క్రమాలను స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు, బొకేలు, శాలువాలు ఏర్పాటు చేయవద్దని టి పి సి సి అధ్యక్షులు నాయకులకు సూచించారని తెలిపారు. ఈసమావేశంలో, పార్టీ శ్రేణులతో సమన్వయం, రాబోయే ఎన్నికల వ్యూహాలు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వంటి అంశాలు చర్చించారన్నారు. మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించారని తెలిపారు. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి సూచనలు చేశారని, నియోజకవర్గంలోని పార్టీ కార్య కలాపాలను మెరుగుపరచడం కోసం అభి ప్రాయాలను పంచుకోవడం జరిగిందనీ ఝాన్సిరెడ్డి తెలిపారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధన్వాడలో సైన్స్ డే సెలబ్రేషన్స్





**కాటారం,ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం రోజున నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ డే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయులు సి వి రామన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టు లు,ఎగ్జిబ్యూసన్ లో ప్రాజెక్ట్ ల గురించి విద్యార్థులు వివరిస్తున్న తీరు పలువురిని ఆకట్టుకున్నాయి. ఒక్కో విద్యార్థి ఒక్కో ప్రాజెక్టు పై ప్రదర్శన చేసి,వారి లోపల దాగి ఉన్న ఆవశ్యకతను వెలికితీశారు. ఈ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనల వల్ల విద్యార్థులకు ఎంతో జ్ఞానం పెరుగుతుందని ఉపాధ్యాయులు తెలియజేసారు. ఈ సంధర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ సి వి రామన్ గూర్చి,నేషనల్ సైన్స్ డే ఆవశ్యకత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# న్యూ కేంబ్రిడ్జి హై స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**కాటారం,ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని న్యూ కేంబ్రిడ్జి హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే,అన్యూవల్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరికీ జాతీయ సైన్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ,విద్యార్థులు కష్టపడి బాగా చదువు కోని తల్లిదండ్రులకు విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్య అనేది తరగని ఆస్తి అని,చదువు తోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని,విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రాడ్యుయేట్లు గా ప్రమోట్ అయిన ఎల్ కేజీ యూ కేజీ విద్యార్థులకు సర్టిఫికెట్లను అంద. జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నమనేని సాయి వాణి,ప్రిన్సిపల్ అన్నమనేని పృధ్విధర్ రావు,ట్రస్మా జిల్లా సెక్రెటరీ సంపత్ రావు, న్యూకేంబ్రిడ్జి వ్యవస్థాపకులు తాటి శ్రీనివాస్,ఆదర్శ నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్,విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ కొండ నాగన్నకు

# అంబటి మహేందర్ రెడ్డి,చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ

- వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేత
- పేదలకు అపన్నహస్తం అందించే నాయకుడు చిలువేరు సమ్మన్న,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్





**మహబూబాబాద్, నవభూమి ,జిల్లా ప్రతినిధి :-** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామానికిలి చెందిన కొండ నాగన్న ఇటీవల రెండు కిడ్నీలు దెబ్బతిని కంటి చూపు మందగించడం తో ఆరు నెలల నుండి పూర్తిగా నారోగ్యానికి గురై రోజు తప్పించి రోజు డయాలసిస్ చేయించుకుంటున్న విషయం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్,ఓబీసీ సెల్ అధ్యక్షులు శీలం మునీష్ గౌడ్ వారికి తెలియజేయగా వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి నాగన్నను పరామర్శించారు లిడిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు చెలువేరు సమ్మయ్య గౌడ్.లి అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని శరవాణిలో వైద్యులతో మాట్లాడి వారి ప్రస్తుత పరిస్థితులను అడిగి మెరుగైన వైద్యం అందించే విధంగా అన్ని విధాల మా సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించి ఒకవేళ అవసరమైతే స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహాయ సహకారాలతోఎల్ ఓ సి ఇప్పిస్తామని, అతని కంటి లేజర్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీలి అధ్యక్షుడు కొండ సురేష్, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, కొండ చిన్న వెంకన్న, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్,జి ఎం పి ఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్,నర్రా అశోక్ వేముల శ్రీనివాస్,చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల ఐలయ్య, ఇనగాల సుదీష్ రెడ్డి,పింగిలి నాగరాజు,మాలి మురళి,కొండ శీను, కొండేటి దీపక్,లింగాల అరవింద్,రేసు సాయి, వేల్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అప్పగించిన కాటారం పోలీసులు



**కాటారం,సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొద్ది రోజుల క్రితం పోగొట్టుకున్న ఐదు మొబైల్ ఫోన్ లను బాధితుల పిర్యాదు మేరకు అనది కాలంలోనే పట్టుకుని శుక్రవారం రోజున బాధితులకు కాటారం ఎస్ఐ అభినవ్ అందజేసారు. వారు ఇచ్చిన మొబైల్ వివరాల ఆధారంగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా కాటారం పోలీసులు అనతి కాలం లోనే మొబైల్ ఫోన్లు వెతికి పట్టుకొని శివరాత్రి జీవన్,తాళ్ళ దిలీప్,కట్ల సందీప్,తుల్సేగారి శివాని,బండం వసంత రెడ్డి లకు శుక్రవారం రోజున అప్పగించి నట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు. పోయిన సెల్ ఫోన్లను అనతి కాలంలోనే తిరిగి అప్పగించడం లో కాటారం పోలీస్ యంత్రాంగం చురుకైన పాత్రను పోషించింది. కాటారం పోలీసు లు త్వరితగతిన బాధితులకు సేవలు అందించడం లో చూపెడుతున్న చొరవను మండల ప్రజలు, వ్యాపారస్తులు కాటారం పోలీస్ లను ప్రశంసించారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్ లను చాకచక్యంగా పట్టుకోవడంలో చొరవ చూపిన కానిస్టేబుల్ లు గణేష్,రమేష్ లను కాటారం ఎస్ఐ అభినవ్,పలువురు అభినందించారు

# సర్వే వివరాలను ఆన్లైన్లో పక్కాగా నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ.నవభూమి ప్రతినిది ఫిబ్రవరి 28-** సర్వే వివరాలను ఆన్లైన్లో పక్కగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి ఎంపీడీఓలతో డేటా ఎంట్రీ ప్రక్రియపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమక్షించా రు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల(సమగ్ర ఇంటింటి కుటుంబ)సర్వేలో వివరాలను నమోదు కాని కుటుంబాల కోసం ఈనెల16నుంచి 28వరకు మరోసారి సర్వేలో భాగంగా వచ్చిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో, అలాగే మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని? వచ్చిన దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తి అయ్యిందా?లేదా?అని కలెక్టర్ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయం, ప్రజాపాలన సేవా కేంద్రాలు, టోల్ ఫ్రీ నంబర్ ద్వారా,అలాగే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లపై కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్1,ఎల్2ఎల్3 జాబితాలను త్వరగా పరిశీలన పూర్తిచేసి, గ్రామాల వారీగా తుది జాబితాను తయారు చేయాలన్నారు. జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే ఖచ్చితమైన కారణాలు ఉండాలన్నారు. అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన నియమాలకు అనుగుణంగా జాబితాలను తయారు చేయాలన్నారు. నిబంధనలను పాటించకుండా అనర్హులను జాబితాలో చేరిస్తే ఆయా పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈసమీక్షలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ మాతృ నాయక్, ఎంపిడిఓలు, తదితరులు, పాల్గొన్నారు

# వైజ్ఞానిక దినోత్సవాలు సాంప్రదాయ వార్షికోత్సవాలు కాకూడదు

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 28, నవభూమి:** ప్రతి సంవత్సరం ప్రపంచ వైజ్ఞానిక విజయాలను విద్యార్థులకు, సమాజానికి తెలియజేసే విధంగా వైజ్ఞానిక దినోత్సవాలను నిర్వహించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు బలాస్టి రమేష్ అన్నారు. సమాజంలో శాస్త్రీయ అవగాహనను పెంచి, నిత్యజీవితంలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వైజ్ఞానిక దినోత్సవాల స్ఫూర్తితో సమాజంలో లోతుగా పాతుకుపోయిన మూఢ విశ్వాసాలను తరిమికొట్టే దిశగా పాలకులు, మేధావులు, ముఖ్యంగా ఉపాధ్యాయులు కంకణం కట్టుకోవాలన్నారు. కొందరు మూఢ నమ్మకాలను సైతం సైన్స్‌తో లింక్ చేస్తూ విచ్చలవిడి వాదనలు చేస్తుండటం దురదృష్టకరమని, ఇలాంటి వారికి గుణపాఠం చెప్పేందుకు ఉపాధ్యాయులు ముందుండాలని సూచించారు. సైన్స్ ద్వారా సమాజం పురోగమించాలి కానీ, వెనుకబడిపోవద్దని బలాస్టి రమేష్ స్పష్టం చేశారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం మరింత కార్యాచరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్

### సి వి రామన్ చిత్ర పటానికి పూలమాలతో అలంకరించి గౌరవ వందనం చేసిన పాఠశాల ప్రిన్సిపల్ చల్ల సునిత

**కాటారం,ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల లో శుక్రవారం రోజున నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత సి వి రామన్ ఫొటోకి పూల మాలతో అలంకరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సైన్స్ డే సందర్భంగా నూతన సైన్స్ ల్యాబ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం విద్యార్థినులు తయారు చేసిన,కంట్రోల్ ఎలక్ట్రికల్ ఎనర్జీ ఇన్ అవర్ స్కూల్,ఎకో సిస్టమ్,ఫుడ్ వాటర్ ఎనర్జీ, చంద్రయాన్ 3 రాకెట్ ప్రయోగం వంటి ప్రయోగ పూర్వక ప్రాజెక్టులను ప్రదర్శించారు.సైన్స్ క్విజ్ కాంపిటీషన్,డ్రాయింగ్ కాంపిటీషన్,వ్యాసరచన పోటీలు,వక్తృత్వ పోటీలు,మూఢ నమ్మకాల నిషేదం పై ఎనిమిదవ తరగతి విద్యార్థిని లు అశ్విని,అలేఖ్య సోది రూపక ప్రదర్శన చేశారు.నేడు ప్రపంచాన్ని వణికిస్తున్న ప్లాస్టిక్ కాలుష్య నివారణ పై స్కిట్,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం సైన్స్ ఉపాధ్యాయు రాలు, ప్రిన్సిపల్ చల్ల సునీత సైన్స్ డే ప్రాముఖ్యత ను విద్యార్థులకు తెలియజేస్తూ, సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవాలని,సైంటిస్టులుగా ఎదుగాలని ఆకాంక్షిస్తూ ప్రసంగించారు.ఈ కార్య క్రమంలో ప్రిన్సిపల్ చల్ల సునీత,సైన్స్ఉపాధ్యాయు రాలు విజయ,నళిని, అరుణ,మణి మాల,సుజాత, శిరీష, సరిత, రాజమణి, స్వప్న, శ్రీలత, రమ్య, కవిత, రాజమణి, సుజాత, ఏఎన్ఎమ్ లక్ష్మి,పిఈటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





# బైండోవర్ ఉల్లంఘన, ఇద్దరికి లక్ష రూపాయల జరిమానా విధింపు

**మహబూబాబాద్ ,నవభూమి , జిల్లా ప్రతినిధి :-** కేసముద్రం మండలంలోని గిర్ని తండాకు చెందిన బానోతు పద్మ అనే మహిళకు అలాగే అమీనాపూర్ కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళకు తహసిల్దార్ దామోదర్ చెరో యాభై వేల రూపాయలు జరిమానా విధించడంతో, బానోతు పద్మ, ఆంగోతు జ్యోతి లు చెరో యాభై వేల రూపాయలు (మొత్తంగా లక్ష రూపాయలు)చెల్లించడం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కేసముద్రం మండలం గిర్ని తండకు చెందిన బానోతు పద్మ అనే మహిళను గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండడంతో ఆమెను కేసముద్రం తహసిల్దార్ దామోదర్ ముందు తేదీ 23-05-2024 న బైండోవర్ చేయటం జరిగింది. అయితే సదరు బానోతు పద్మ మళ్లీ 30-08-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడం జరిగింది. అలాగే కేసముద్రం మండలం అమీనాపూర్ కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళ కూడా గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండటంతో, ఆమెను కేసముద్రం తహసిల్దార్ దామోదర్ముందు తేది 29-04-2024 న బైండోవర్ చేయడం జరిగింది అయితే సదరు ఆంగోతి జ్యోతి మళ్లీ తేదీ 22-07-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడటం జరిగింది.

అయితే బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు బానోత్ పద్మ ఆంగోతు జ్యోతి లను కేసముద్రం తహాసిల్దార్ దామోదర్ ముందు ఈ రోజు ప్రవేశపెట్టగా వారు, సదరు మహిళలకు చేరో యాబై వేల రూపాయల జరిమానా విధించడం తో బానోతు పద్మ మరియు ఆంగోతు జ్యోతిలు చేరోయాబై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించటం జరిగిందని గూడూరు ఎక్సైజ్



%జ×, చీ%. బిక్షపతి తెలిపారు.

ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో శ్రీమతి శీలం రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, యుగంధర్, నరేష్, వెంకన్న, బాలకృష్ణ, దేవేందర్, కిషోర్, సాయిరాం, గద్దర్ లు పాల్గొన్నారు

### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో

# జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు






**కాటారం,ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** డిస్కవరీ ఆఫ్ రామన్ ఎఫెక్ట్ బై సర్ సి వి రామన్ జాతీయ సైన్స్ దినోత్సవం - 2025 సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాటారంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి లుగా వచ్చిన మేధావుల వర్గం ప్రొఫెసర్ల చే కళాశాల విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో భాగంగా ఇంజినీరింగ్,నిత్య జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యత గురించి నిపుణులైన ప్రొఫెసర్ల చే ప్రత్యేక సెమినార్ నిర్వహించారు.ఇందులో భాగంగా మినిస్టరి ఆప్ సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి,యునివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి, ఐఐటీ లో సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి, ఇంజనీరింగ్ లో సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి, నిత్య జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యత గురించి కూలంకషంగా విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. పరిసరాల పరిరక్షణకు భారత యువత పాత్ర చేయవలసిన కార్యాచరణ, వివిధ అంశాలపై దిశా నిర్దేశం ఉపోద్ఘాతం మేధావి వర్గం హితబోధ చేసారు.నవ భారత నిర్మాణ అభివృద్ధిలో భాగంగా ఇంప్రూవ్మెంట్ ఆఫ్ ఇండియన్ యూత్ పర్ గ్లోబల్ లీడర్ షిప్ ఇన్ సైన్స్,టెక్నాలజీ మొదలగు విషయాలపై విద్యార్థుల కు తగు సలహాలు సూచనలు ఇస్తూ ఉత్తేజ పరుస్తూ ఎంకరేజ్ చేసారు.అదే విధంగా డిప్లొమా మెకానిక్ ఇంజనీరింగ్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థులు వారి సృజనాత్మకత శక్తిని ఉపయోగించి తయారు చేసిన సాంకేతిక పరికరాల ప్రాజెక్ట్ లను తిలకించి చాలా బాగున్నాయి అని విద్యార్థులను అభినందించారు. అంతేగాక జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ సందర్భంగా ముందస్తుగా కళాశాలలో ఉపన్యాస, క్విజ్,వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థుల కు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వి.రవిందర్,జాయింట్ సెక్రటరీ తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్,ముఖ్య వక్తగా ప్రొఫెసర్ వి.కిషన్, జోనల్ కోఆర్డినేటర్ తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్,మరొక ముఖ్య వక్తగా ప్రొఫెసర్ యం.రాధాకిషన్,వాగ్దేవి ఫార్మసీ కళాశాల వరంగల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. యం.రాజ్ కుమార్,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**వీపనగండ్ల మార్చి 1 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రముఖ భారత శాస్త్రవేత్త నోబుల్ గ్రహిత సివి రామన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు 35 సైన్స్ ప్రయోగాలను సొంతంగా తయారు చేసి ప్రదర్శించారు,ఈ ప్రయోగాలను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు.అశోక్ అనే విద్యార్థి సెన్సార్ వాటర్ సిస్టం ప్రయోగాన్ని, గౌతమ్ అనే విద్యార్థి మంకీ గన్, చందు అనే విద్యార్థి ఎలక్ట్రానిక్ బెల్,మనోజ్ అనే విద్యార్థి మైక్రోస్కోప్ ద్వారా మొక్కల ఆత్మనిర్మాణాలను ప్రదర్శించటం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్ మాట్లాడుతూ,,, విద్యార్థుల మేధో శక్తిని పెంపొందించడానికి సైన్స్ ప్రయోగాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని,కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని దానికి అనుగుణంగా విద్యార్థులు చదవాలన్నారు



# జిల్లాలో సజావుగా ముగిసిన పోలింగ్

- **94.31 శాతంగా నమోదు**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 27–** జిల్లాలోసజావుగా ముగిసిన పోలింగ్ (94.31)శాతంగా నమోదైందని జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం (12) పోలింగ్ కేంద్రాలు ఉండగా పోలింగ్ కేంద్రం నంబర్ 5 ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, జనగామలో(94.13) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 6 – జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో (89.29) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 7 జెడ్పీపీఎస్ఎస్, కామారెడ్డి గూడెంలో(98.08) శాతం పోలింగ్ కేంద్రం నంబర్8 జెడ్పీ పీఎస్ఎస్, కొడకండ్లలో (96.88) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 9 – జెడ్పీపీఎస్–ఎస్, తరిగొప్పులలో (వంద) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 10 – జెడ్పీఎస్ఎస్, వెస్ట్ జాఫర్గడ్ లో (వంద) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 11 జెడ్పీపీఎస్ఎస్, బచ్చన్నపేటలో (87.14) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 12 – జెడ్పీపీఎస్ఎస్ (బాలికల), ఘనపూర్ (స్టేషన్)లో (98.51) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 13 – జెడ్పీపీఎస్ఎస్, ఈస్ట్ నర్మేటలో (96.77) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 14 జెడ్పీపీఎస్ఎస్, రఘునాథపల్లిలో (97.87) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 15 జెడ్పీఎస్ఎస్, లింగాల ఘనపురంలో (93.62) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 16 –జెడ్పీపీఎస్ఎస్, చిల్పూర్ లో (93.75) శాతంగా పోలింగ్ నమోదైందని కలెక్టర్ వివరించారు. ఈమేరకు జిల్లాలో మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు (1,002)కు గాను (945) మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. అలాగే పురుష ఓటర్లు (614)కు గాను (584) మంది, మహిళా ఓటర్లు (388)కి గాను(361)మంది ఓటును సద్వినియోగించుకున్నారన్నారు. ఇందులో భాగంగా పోలింగ్ కేంద్రం నంబర్ 5 ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, జనగామ పరిధిలో పురుష ఓటర్లు (307), మహిళా ఓటర్లు (204)తో మొత్తం (511) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (291), మహిళా ఓటర్లు (190)తో మొత్తం (481) మంది ఓటర్లు ఓటును ఉపయోగించు కున్నారన్నారు.పోలింగ్ కేంద్రం నంబర్ 6 – జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో పరిధిలో పురుష ఓటర్లు (46), మహిళా ఓటర్లు 38తో మొత్తం (84) మంది ఓటర్లన్నారు. పురుష ఓటర్లు (44), మహిళా ఓటర్లు (31)తో మొత్తం (75) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 7 – జెడ్పీపీఎస్ఎస్, కామారెడ్డిగూడెంలో పరిధిలో పురుష ఓటర్లు (34), మహిళా ఓటర్లు (18)తో మొత్తం (52) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (33), మహిళా ఓటర్లు (18)తో మొత్తం (51) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 8 – జెడ్పీపీఎస్ఎస్, కొడకండ్లలో పరిధిలో పురుష ఓటర్లు (20), మహిళా ఓటర్లు (12)తో మొత్తం (32) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (20), మహిళా ఓటర్లు (11)తో మొత్తం (31) మంది ఓటర్లని తెలిపారు.. పోలింగ్ కేంద్రం నంబర్ 9 – జెడ్పీపీఎస్ఎస్, తరిగొప్పులలో పరిధిలో పురుష ఓటర్లు (8), మహిళా ఓటర్లు (8)తో మొత్తం (16) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (8), మహిళా ఓటర్లు (8)తో మొత్తం (16) మంది ఓటర్లన్నారు. పోలింగ్ కేంద్రం నంబర్ 10 – జెడ్పీఎస్ఎస్, వెస్ట్ జాఫర్గడ్ పరిధిలో పురుష ఓటర్లు (13), మహిళా ఓటర్లు (16)తో మొత్తం (29) మంది ఓటర్లని తెలిపారు.పురుష ఓటర్లు (13), మహిళా ఓటర్లు (16)తో మొత్తం (29) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 11 – జెడ్పీపీఎస్ఎస్, బచ్చన్నపేట పరిధిలో పురుష ఓటర్లు (43), మహిళా ఓటర్లు (27)తో మొత్తం (70) మంది ఓటర్లన్నారు. పురుష ఓటర్లు (39), మహిళా ఓటర్లు (22)తో మొత్తం (61) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 12 – జెడ్పీపీఎస్ఎస్ (బాలికల), ఘనపూర్ (స్టేషన్) పరిధిలో పురుష ఓటర్లు (45), మహిళా ఓటర్లు (22)తో మొత్తం (67) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (44), మహిళా ఓటర్లు (22)తో మొత్తం (66) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 13 – జెడ్పీపీఎస్ఎస్, ఈస్ట్ నర్మేట పరిధిలో పురుష ఓటర్లు (25), మహిళా ఓటర్లు (6)తో మొత్తం (31) మంది ఓటర్లని తెలిపారు.ఓటర్లు కాగా పురుష ఓటర్లు (24), మహిళా ఓటర్లు (6)తో మొత్తం (30) మంది ఓటర్లనీ, పోలింగ్ కేంద్రం నంబర్ 14 – జెడ్పీపీఎస్ఎస్, రఘునాథపల్లిలో పరిధిలో పురుష ఓటర్లు (30), మహిళా ఓటర్లు (17)తో మొత్తం (47) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (29), మహిళా ఓటర్లు (17)తో మొత్తం (46) మంది ఓటర్లనీ తెలిపారు.పోలింగ్ కేంద్రం నంబర్ 15 – జెడ్పీఎస్ఎస్, లింగాల ఘనపురం పరిధిలో పురుష ఓటర్లు (32), మహిళా ఓటర్లు (15)తో మొత్తం (47) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (29), మహిళా ఓటర్లు (15)తో మొత్తం (44) మంది ఓటర్లన్నారు. పోలింగ్ కేంద్రం నంబర్ 16 – జెడ్పీపీఎస్ఎస్, చిల్పూర్ పరిధిలో పురుష ఓటర్లు (11), మహిళా ఓటర్లు (5)తో మొత్తం (16) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (10), మహిళా ఓటర్లు (5)తో మొత్తం (15) మంది ఓటర్లు తమ ఓటును వేశారని తెలిపారు.అదే విధంగా జిల్లాలోని(12) మండలాల్లోని (12) పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన నాలుగు రూట్ ల నుండి పోలైన ఓట్ల పోలింగ్ బాక్స్ లతో సిబ్బంది నల్గొండలోని రిసెప్షన్ కేంద్రానికి తరలి వెళ్లారని తెలిపారు.

# రసవత్తరంగా ముగిసిన గన్నారం జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలు

**విజేతగా కొత్తపల్లి రన్నర్ గన్నారం జట్టు**







**రాయపర్తి ఫిబ్రవరి 28 (నవభూమి):** రాయపర్తి మండలం గన్నారం గ్రామం లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్. నిర్వహించడం జరిగింది యువత మరియు క్రీడాకారులు జిల్లా స్థాయిలో మరియు మండల స్థాయిలో సుమారు 30 రోజులు 45 జట్టులు క్రికెట్ క్రీడలలో పాల్గొని క్రీడా స్ఫూర్తితో అత్యంత అద్భుతంగా క్రికెట్ జట్టులు రాణించడం జరిగింది .పోరాట పటిమతో అత్యంత ఆసక్తికరంగా జిల్లా స్థాయి మరియు మండల స్థాయి యువ క్రికెట్ క్రీడాకారులు పాల్గొని పోటాపోటీగా క్రీడ స్ఫూర్తితో అడగా చివరిగా జిల్లా స్థాయి క్రికెట్ విజేత టీం గా కొత్తపల్లి క్రికెట్ యువ జట్టు ప్రథమ స్థానాన్ని మరియు ధీటుగా పోటీని అందించి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న గన్నారం యువ క్రికెట్ జట్టు. ప్రథమ విజేతగా నిలిచిన కొత్తపల్లి జట్టుకు బహుమతి అందించిన వారు దాత :"డా"జన్నపురెడ్డి శ్రీరామ్ రెడ్డి " ఆధ్వర్యంలో, రూ :20,000 మరియు రన్నర్ జట్టు కెప్టెన్ మునిగాల రాజశేఖర్ కు ద్వితీయ బహుమతి నీ అందించిన వారు బహుమతి ప్రదాత : నందన బోయిన ప్రవీణ్ రూ: 10000 అందించడం జరిగింది . దాదాపు 30 రోజులు నిరవధికంగా 40 జట్టులకు మంచినీరు మొదలుకొని ప్రతి ఒక్క అవసరాలను అందించి అందరిని సంతృప్తి పరిచినమేనేజ్మెంట్ ను క్రీడలలో పాల్గొన్న జట్టు కెప్టెన్లు మరియు క్రీడాకారులు మేనేజ్మెంట్ టీం ను అభినందించడం జరిగింది ఇలాంటి క్రీడలు రాబోయే కాలంలో మరెన్నో నిర్వహించాలని గ్రామ యువ క్రీడాకారులు మరియు గ్రామ పెద్దలు మేనేజ్మెంట్ కు అభినందన తెలియజేస్తూ కోరుకోవడం జరిగింది. మేనేజ్మెంట్ సభ్యులు నందన బోయిన ప్రవీణ్, రాజశేఖర్ మునిగాల ,సాంబశివ, రాజు, , రాకేష్, శ్రీకాంత్, ప్రభుదేవా, రాజు,వికాస్,వంశీ, చింటూ.గ్రామ పెద్దలు..సర్పంచ్, భాస్కర్, సుధాకర్,పెద్దాపురం,ఎల్లేష్, ప్రవీణ్,కర్ణాకర్, ప్రభాకర్, వెంకటయ్య, గజేందర్ రెడ్డి, నర్సయ్య, శ్రీను, సోమయ్య, సోమరాజు,గ్రామ ప్రజలు.. తదితరులు పాల్గొన్నారు

# కల్వచర్ల ఉపాధ్యాయుని కి పదవీ విరమణ సన్మానం

**రామగిరి–నవభూమి:**–41 సంవత్సరాల రెండు నెలల సర్వీస్ పూర్తి చేసుకుని 61 సంవత్సరాల వయస్సు పూర్తితో పదవీ విరమణ పొందుతున్న కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం) ఉపాధ్యాయులు జక్కు సత్యనారాయణమూర్తి ని పాఠశాల ఆవరణలో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ శోభన్ రావు, సహ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు, పుర ప్రముఖులు తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలగాని శ్రీధర్ చేనేత కండువా కప్పి మార్కండేయ దైవం ఫోటోను జ్ఞాపికగా అందించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకుంటూ వారు చేసిన సేవలను కొనియాడారు.

# ఆదర్శ హైస్కూల్‌లో ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్ పో

- **విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ పలువురిని ఆకట్టుకుంది**






**కాటారం,ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో శుక్రవారం రోజున నిర్వహించిన సైన్స్ ఎక్స్ పో –2025 పలువురిని ఆకట్టుకుంది.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు సి వి రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నూతన ఆవిష్కరణలు, సైన్స్ ఎగ్జిబ్యూషన్,సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకో,భవిష్యత్తును తీర్చి దిద్దుకో,జాతీయ సైన్స్ దినోత్సవం వర్ధిల్లాలి వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా చైర్మన్ కరుణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచు కొనాలని అన్నారు.శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు,ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు